క్లుప్తంగా

ప్రతిభ చాటిన విద్యార్థినికి సన్మానం


నిర్మలను సన్మానిస్తున్న ఎస్టీయూ నాయకులు

ఆదోని సెంట్రల్: ఇటీవల విడుదలైన ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థినికి ఎస్టీయూ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదోని మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామానికి చెందిన నిర్మలకు చదువుపై ఉన్న ఆసక్తిని గమనించిన వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు ఆస్పరి మండలంలోని పుటకలమర్రి మోడల పాఠశాలలో ఇంటర్మీడియెట్ చేర్పించారు. సీనియర్ ఇంటర్మీడియెట్ ఎంపీసీ గ్రూపులో 966/1000 మార్కులను సాధించి మండల టాపర్‌గా నిలిచింది. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన అంబేడ్కర్ జయంతిని ప్రతిభావంతురాలైన నిర్మలను సన్మానించి, అంబేడ్కర్ ఫొటోతో పాటు నగదు అందించి ప్రోత్సహించారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు


హాస్టల్ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు

నందవరం : విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో వార్డెన్ క్రాంతికుమార్ నేతృత్వంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి తహసీల్దార్, ఈఓపీఆర్డీ సందీప్ అంజలి ఘటించారు. అంబేడ్కర్ జీవిత చరిత్రపై హాస్టల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. వార్డెన్ క్రిష్ణమూర్తి, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి


పోస్టర్లను విడుదల చేస్తున్న టౌన్ సీఐ శ్రీనివాసులు, ఫైర్ ఎస్‌ఐ రామాంజనేయులు

ఎమ్మిగనూరురూరల్: అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ వి. శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ ఆఫీసర్ జి.రామాంజనేయులు ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టౌన్ ఎస్‌ఐ డాక్టర్ నాయక్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణే లక్ష్యం

ఆదోని అర్బన్: అగ్ని ప్రమాదాల నివారణే లక్ష్యమని ఆదోని అగ్నిమాపక కేంద్రం అధికారి రామాంజనేయులు తెలిపారు. పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ ఆధ్వర్యంలో విడుదల చేశారు. అంతకముందు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

బెల్లంఊట ధ్వంసం

ఆదోని రూరల్: పట్టణ శివారులోని ఎల్లమ్మ కొండల్లో నాటుసారా స్థావరంపై దాడులు చేసి 365 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేసినట్లు ఆదోని ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ సోమవారం తెలిపారు. తమ సిబ్బందితో దాడులు చేయగా, 12 లీటర్ల నాటుసాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నాటుసారా తయారు చేసిన ఆదోని వాల్మీకినగర్‌కు చెందిన బోయ మురళి, ఎంఐజీ కాలనీకి చెందిన బెల్లం అమ్మిన వ్యాపారి ఓబులేష్‌లపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

ఆదోని అర్బన్: ఆదోని పట్టణంలోని వెంకన్నపేటలో గత నెల 28న లక్ష్మిశ్వేత అనే మహిళను కత్తితో బెదిరించి మెడలో చైన్, బంగారు నల్లపూసల దండ, తాళిబొట్లు ఎత్తుకెళ్లిన దొంగను ఆదోని టూటౌన్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ముద్దాయి వివరాలను పోలీసులు వెల్లడించారు. నిందితుడు ఆదోని పట్టణంలోని వడ్డే ఏరియా ప్రాంతానికి చెందిన వడ్డే రవికుమార్‌ను ఆదోని రైల్వేస్టేషన్ వద్ద అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. అతని వద్ద నుంచి బంగారు చైన్ (24 గ్రాములు), నల్లపూసల దండ (10.30 గ్రాములు), తాళిబొట్లు (2.6 గ్రాములు), మొత్తం బంగారం 36.36 గ్రాములు స్వాధీనం చేస్తుకున్నామన్నారు. వీటి విలువ రూ.1.50 లక్షలు అని చెప్పారు.

ఉరుకుందలో సుదర్శన హోమం

కౌతాళం: ఉరుకుంద ఈరన్నస్వామి దేవాలయంలో సోమవారం సుదర్శన హోమాన్ని వేద పండితుడు మోహన్‌మురళీ కృష్ణశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం జరిగిన పల్లకీ మహోత్సవంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఈరప్పస్వామి, డిప్యూటీ కమిషనర్ విజయరాజు, ముఖ్య అర్చకులు నాగరాజుస్వామి పాల్గొన్నారు.


అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్, అధికారులు


ఆదోనిలో జోహార్లు అర్పిస్తున్న దివ్యాంగుల సంఘం నాయకులు


ఎమ్మిగనూరులో విజేతలకు బహుమతులు అందజేస్తున్న మల్లెల ఆల్‌ఫ్రెడ్‌రాజు


మాట్లాడుతున్న ఎమ్మిగనూరు స్పెషల్ ఆఫీసర్, జిల్లా డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ అధికారి రమణారెడ్డి



గోనెగండ్లలో అంబేడ్కర్ చిత్రపటంతో ఊరేగిస్తున్న దృశ్యం

అంబేడ్కర్ సేవలు మరువలేనివి

- వాడవాడలా అంబేడ్కర్ జయంతి
- నివాళులర్పించిన అధికారులు, రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు

ఆదోని రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సేవలు మరువలేనివని ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అన్నారు. సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ 134వ జయంతిని నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో అణగారినవర్గాల అభ్యున్నతికి, ఆర్థిక, రాజకీయ, సమాన హక్కుల కోసం రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలు నేడు బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సబిహా పర్వీన్, ఆదోని తహసీల్దార్ శివరాముడు, ఉప తహసీల్దార్ వలీబాషా, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో..

ఆదోని టౌన్: పట్టణంలోని ఎస్కేడీ కాలనీలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, పార్టీ పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు, కౌన్సిలర్ ఫయాజ్‌అహ్మద్, నాయకులు సిద్ద మల్లికార్జున, పార్టీశ్రేణులు మోటార్ సైకిళ్లపై ప్రదర్శనగా పాత బస్టాండు సర్కిల్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అంబేడ్కర్ విగ్రహానికి గజమాలను వేసి నివాళులర్పించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ దేవదాస్, దళిత సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్, వైఎస్సార్‌సీపీ తాయన్న, గోవింద రాజులు, మహిళా నాయకురాళ్లు లక్ష్మి, శ్రేణులు ఇబ్రహీం, కిషోర్, కుంకనూరు వీరేష్, నాగరాజ్, వై.పి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

- ఆర్టీసీ డిపోలోని గ్యారేజ్ సెక్షన్‌లో ఉద్యోగులు సక్రప్ప ఆధ్వర్యంలో అసిస్టెంట్ మేనేజర్ వేణుగోపాల్, టీబీసీ మల్లికార్జున పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన గావించారు.
- పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.
- ఆదోని పట్టణంలోని పాత బస్టాండు సర్కిల్‌లో నిఅంబేడ్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు సాయిబాబా, బీసీ సంఘం నాయకులు దస్తగిరినాయుడు, వాల్మీకి సంఘం నాయకులు గుంతప్ప, నల్లారెడ్డి , కురువ సంక్షేమ సంఘం, మాలమహానాడు సంఘం జిల్లా అధ్యక్షులు సాయిరామ్ నివాళులర్పించారు.

ఆదోని అర్బన్: పట్టణంలోని విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం డా.బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ డీఈఈ హరి, ఏడీఈ పురుషోత్తం, ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కౌతాళంలో అవాజ్ కమిటీ అధ్యర్యంలో నివాళులర్పిస్తున్న ముస్లింలు

- పట్టణంలోని దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కమతం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.
- అంబేడ్కర్ చిత్రపటానికి ఏబీవీపీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరేష్, గోవిందరాజ్, ఉమా మహేష్ తదితరులు పాల్గొన్నారు.
- బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు సాయి, విజయ్‌కృష్ణ, రమాకాంత్, తాయన్న, మల్లిక తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ మధుసూదన్, వైఎస్సార్‌సీపీ పట్టణ నాయకులు చంద్రకాంత్ రెడ్డి, నరసింహులు, ఫయాజ్‌అహ్మద్


ఎమ్మిగనూరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద జోహార్లు అర్పిస్తున్న ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

ఎమ్మిగనూరుటౌన్: భారత రాజ్యాంగ నిర్మాత, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ అని బుట్టాఫౌండేషన్ అధినేత వైఎస్సార్‌సీపీ నాయకులు బుట్టా శివనీలకంఠ అన్నారు. పట్టణంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర వీరశైవలింగాయత్ విభాగం అధ్యక్షుడు రుద్రగౌడ్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కేఎస్ రఘు, వైస్ చైర్మన్ తదితరులు స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన జిల్లా ఉపాధ్యక్షుడు

స్థానిక బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీపీ కేశన్నలతో పాటు పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో, దళిత, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

భారత రాజ్యాంగ వజ్రోత్సవాలు, అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి జయంతి ఉత్సవ కమిటీ నాయకులు బహుమతులను అందజేశారు. పోటీల్లో మనోజ్, భరత్‌కుమా ర్, భోశేశ్వరి, వేణుగోపాల్ విజేతలుగా నిలువగా.. సామాజిక వేత్త మల్లెల ఆల్‌ఫ్రెడ్‌రాజు, కన్వీనర్ దేవపాల్, పరిగెల భాస్కర్, రుద్రాక్షల బజారి, ఆనంద్ చైతన్యలు బహుమతులను అందజేశారు.

ఎమ్మిగనూరురూరల్: స్థానిక బాలికల ఎస్సీ హాస్టల్‌లో వార్డెన్ సరస్వతి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ అధికారి రమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్, ఏపీఎం రాఘవేంద్ర, ఏపీఎం జయశ్రీ, డీఆర్‌డీపీ వెలుగు డీపీఎంలు హజరత్, కాశీశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.


మంత్రాలయంలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ, జై భీమ్, ఎంఆర్‌పీఎస్ నాయకులు

గోనెగండ్ల: మండల కేంద్రంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. గంజిహళ్లి రోడ్డు నుంచి బస్టాండ్ వరకు అంబేడ్కర్ చిత్రపటంతో డప్పులతో ఊరేగింపుగా వెళ్లారు.అనంతరంఅంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సర్పంచ్ హైమవతి పాల్గొన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టు స్టేజ్ సమీపంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నందవరం: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో, ఎంపీడీఓ కార్యాలయంలో ఈఓపీఆర్డీ సందీప్, సూపరింటెండెంట్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో, నందవరం మేజర్ గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ తోట సావిత్రి, ఉప సర్పంచ్ శివారెడ్డిగౌడ్ నేతృత్వంలో, అలాగే మండల కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్ ఖండ కార్యాలయంలో జిల్లా ప్రచార ప్రసార ప్రముఖ్ ఉపేంద్రరెడ్డి, ఖండ కార్యాలయ అధ్యక్షుడు శ్రీవర్ధన్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

కోసిగి: మండల కేంద్రంలో జైభీమ్ అంబేడ్కర్ విగ్రహ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కడపాళెం ఎస్సీ కాలనీ నుంచి భారీ చిత్ర పటాన్ని పురవీధుల గుండా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో విగ్రహ స్థలం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ భారీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు చేరుకుని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కరెప్ప అధ్యక్షతన సీఐ మంజునాథ్, ఎస్‌ఐ హనుమంత రెడ్డి, డాక్టర్ మనోజ్‌కుమార్‌లు చిత్ర పటానికి పూలమాలలు వేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈరన్న, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అయ్యమ్మ, ఈఓ తిరుమలేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

పెద్దకడబూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జయరాముడు ఆధ్వర్యంలో ఎంపీపీ శ్రీవిద్య, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళర్పించారు. అదేవిధంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లోఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎంపీ యువరాజు ఆధ్వర్యంలో వేడుకలను జరుపుకున్నారు. స్థానిక ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహానికి సర్పంచ్ రామాంజినేయులు ఆధ్వర్యంలో ఎంపీపీ శ్రీవిద్య పూలమాలలు వేసి నివాళర్పించారు.

మంత్రాలయం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర సర్కిల్‌లో జై భీమ్ ఎమ్మార్పీస్ నాయకులు ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు భీమారెడ్డి, ఉపాధ్యాక్షుడు తెల్లబండ్ల భీమయ్య, గోరుకల్లు కృష్ణస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జై భీమ్ ఎంఆర్పీస్ వ్యవస్థాపకులు చిక్కం జానయ్య, హనుమన్నలు వైఎస్సార్‌సీపీ నాయకులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ హోటల్ పరమేష్, ఎంపీటీసీ వెంకటేష్ శెట్టి, వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యుడు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మిగనూరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బుట్టా శివనీలకంఠ

కౌతాళం: స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పాల్‌దినకర్, కార్యదర్శి ప్రకాశం ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద మండలంలోని వివిధ దళిత సంఘాల నేతలు నివాళులర్పించారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో మల్లయ్య, దళిత సమాఖ్య ఆధ్వర్యంలో ప్రకాశ్, తిమోతి, నివాళులర్పించారు. మండల అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో దూద్‌బాషా, ఇసాక్, అబ్దుల్‌షుకుమార్, తాహెర్‌ల ఆధ్వర్యంలో ముస్లింలు పెద్ద ఎత్తున తరలి వచ్చి నివాళులర్పించారు. జైభీమ్ వ్యవస్థాపకుడు కొతాళం మాజీ సర్పంచ్ అవతారంల ఆధ్వర్యంలో గ్రామ పుర వీదుల గుండా ర్యాలీ నిర్వహించారు.


నందవరంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ కన్వీనర్ శివారెడ్డిగౌడ్


కోసిగిలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేస్తున్న సీఐ మంజునాథ్, ఎస్‌ఐ హనుమంత రెడ్డి


పెద్దకడబూరులో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ శ్రీవిద్య


కోసిగిలో ర్యాలీ నిర్వహిస్తున్న జై భీమ్ ఉత్సవ కమిటీ నాయకులు

పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

ఎమ్మిగనూరుటౌన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి ఇటీవల నియామకైన నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివనీలకంఠ సూచించారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గోనెగండ్ల మండల వైఎస్సార్‌సీపీ నూతన కమిటీ ఉపాధ్యక్షుడిగా నియామకమైన చికెన్ రాజ ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అక్టివిటి కార్యదర్శినాయకుడు బందెనవాజ్, మండల నాయకులు గోవిందు, బగిలి ఉస్మాన్, నద్దిముల్లా తదితరులు పాల్గొన్నారు.


బుట్టా శివనీలకంఠకు సత్కరిస్తున్న నాయకులు

ఇంటి పన్నులు వసూలు చేయాలి

గోనెగండ్ల : ప్రతి గ్రామంలో ఇంటి పన్నులను సకాలంలో వసూలు చేయాలని ఈఓఆర్డీ అనంతసేన సూచించారు. సోమవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ సతీష్, కార్యదర్శులు వెంకటేష్, వెంకటేశ్వర్లు, సర్పంచులు తోలు రాముడు, హైమవతి తదితరులు పాల్గొన్నారు.

500 మందికి అన్నదానం

ఆదోని రూరల్: పట్టణంలోని అంబేడ్కర్‌నగర్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని మాల మహానాడు పట్టణాధ్యక్షుడు బొబ్బిలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జైభీమ్ సాయిరామ్, డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్, మండలాధ్యక్షుడు నరేష్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థులకు సన్మానం


విద్యార్థినులను సన్మానిస్తున్న వీరసేనరెడ్డి

కౌతాళం: ఇంటర్ ఫలితాల్లో 900 పైగా మా ర్కులు సాధించిన మండల పరిధిలోని కామ వరం గ్రామానికి విద్యార్థులను వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, కౌతాళం సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు వీరసేనరెడ్డి సోమవారం సన్మానించారు. ఎంపీసీలో మల్లికార్జున 965 , కె. రంగమ్మ 958, భాగ్యలక్ష్మి, 945, స్నేహలత 941మార్కులు సాధించారు. బైపీసీలో మాధురి 909మార్కులు సాధించడంతో ఆయన తన నివాసం వద్ద శాలువతో సన్మానించారు.

ఐక్యతగా పోరాడాలి

ఆదోని రూరల్: దేశంలో లాల్ నీల్ జెండాలు ఏకమై పోరాటా చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.అజయ్‌బాబు, సీపీఐ పట్టణ, మండల కార్యదర్శి సుదర్శన్, కల్లుబావిరాజు పిలుపునిచ్చారు. సోమవారం సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ మైదానం నుంచి ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ పరిరక్షణకై సీపీఐ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రచార ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వెంకన్న, వై.టి.భీమేష్, హుసేని,విజయ్ పాల్గొన్నారు.

మేలో ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షలు

కోసిగి: ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షలు మే 12 నుంచి 20వ తేదీ వరకు ఉంటాయని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సమీరా రెడ్డి సోమవారం తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్న 12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ఉంటాయని చెప్పారు. ఇందుకు గానూ పరీక్ష ఫీజును ఈనెల 15 నుంచి 22వ తేదీలోగా చెల్లించాలని సూచించారు. పరీక్షలలో మార్కులు తక్కువ వచ్చిన వారు రీవెరిఫికేషన్ కూడా ఫీజు చెల్లించవచ్చని తెలిపారు.

ఈనెల 21న 6వ తరగతి ప్రవేశ పరీక్ష

ఏపీ మోడల్ స్కూల్‌లో 2025–2026 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతి ప్రవేశానికి ఈనెల 21వ తేదీ ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రిన్సిపాల్ సమీరా రెడ్డి తెలిపారు. ఈనెల 20వ తేదీన జరగాల్సిన పరీక్షను ఈస్టర్ పండుగ కారణంగా 21వ తేదీకి మార్చినట్లు చెప్పారు. పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఉంటుందని తెలిపారు.

ముగిసిన భీరలింగేశ్వర స్వామి ఉత్సవాలు


స్వగ్రామాలకు తరలివెళ్తున్న పల్లకీలు

కోసిగి: మండల కేంద్రం కోసిగిలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న భీరలింగేశ్వర స్వామి పల్లకోత్సవాలు సోమవారంతో ముగిశాయి. సోమవారం ఆలయంలో పూజారి మల్లయ్య స్వామి నేతృత్వంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా వివిధ రూపాలలో స్వామి వారి ఉత్సవ మూర్తులను 7 పల్లకీలు కోసిగికి చేరుకున్నాయి. కోసిగి జడే మల్లయ్య స్వామి, కర్ణాటక ప్రాంతానికి చెందిన ఉప్పళ కరిలింగేశ్వర స్వామి, కుప్పగల్లు కొణిగి నూరప్ప స్వామి, మనేకుర్తి అయ్యళప్ప స్వామి, గట్టుబిచ్చాలి కుణిషప్ప స్వామి, కుంభళ మల్లయ్య స్వామి, పర్వతాపురం అయ్యళప్ప స్వామిల పల్లకోత్సవాలకు ప్రత్యేక పూజలు చేసి కలశాలు, డోలు వాయిద్యాలతో తిరిగి స్వగ్రామాలకు సాగనంపారు. దీంతో ఉత్సవాలు ముగింపు పలికారు. ఇందులో వివిధ గ్రామాల కురుబ కులస్తులు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద సృష్టించాలి

గోనెగండ్ల : చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో తయారు చేసే ఎరువుల ద్వారా సంపద సృష్టించి పంచాయతీకి ఆదాయం పెంచాలని డీపీఓ భాస్కర్ సూచించారు. సోమవారం మండల కేంద్రం గోనెగండ్లలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రతి రోజు పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటికీ వెళ్లి తడి పొడి చెత్తను సేకరిస్తున్నారా లేదా? గ్రామంలో రోజు ఎంత చెత్త సేకరిస్తున్నారు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఆబాదీ రీ సర్వేకు అందరు సహకరించాలి

వచ్చే నెలలో జిల్లాలోని ప్రతి గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టే ఆబాదీ రీ సర్వేకు ప్రజలు సహకరించాలని డీపీఓ భాస్కర్ కోరారు. మే, జూన్ నెలలో ప్రతి గ్రామంలో సర్వే జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ అనంత సేన, పంచాయతీ ఈఓ సతీష్, సిబ్బంది ఉన్నారు.


చెత్త సంపద కేంద్రంను పరిశీలిస్తున్న డీపీఓ భాస్కర్

విద్యార్థినికి న్యాయం జరిగేలా చూస్తాం

ఆదోని సెంట్రల్: కృష్ణా జిల్లా రావివారి పాలెం గ్రామానికి చెందిన పదోతరగతి విద్యార్థిని ప్రసన్నసాయికి న్యాయం జరిగేలా చూస్తానని రజక కార్పొరేషన్ చైర్మన్ సి.సావిత్రి హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన పదో తరగతి ఫిజికల్ సైన్స్ పరీక్షల్లో తన జవాబు పత్రంలో ఓ జవాబును కొట్టి వేయించిన ఇన్విజిలేటర్‌పై చర్యలు తీసుకోవాలని రావివారి పాలెం గ్రామానికి చెందిన ప్రసన్నసాయి అనే విద్యార్థిని సోమవారం ఆదోనికి చేరుకొని, చైర్మన్‌ను ఆమె క్యాంపు కార్యాలయంలో కలిసి విన్నవించింది. ఈ విషయంపై విద్యాశాఖ డైరెక్టర్, ప్రిన్సిపాల్ సెక్రటరీతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు.